# రైతులు.. పేదలే అజెండా..!

మన అజెండా రైతులూ.. పేదలే.. వారి కోసం మరింత కష్ట పడాలి.. భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించాలి.. అని తెదేపా అధినేత చంద్రబాబు జిల్లా నేతలకు ఉద్బోధించారు. సైకిల్ యాత్ర గురించి కష్ట పడ్డారంటూ అభినందించారు. బహిరంగ సభ ముగిసిన అనంతరం మంగళవారం రాత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ఇతర నేతలతో ఆయన ఎన్నెస్పీ అతిథి గృహంలో మాట్లాడారు. సైకిల్‌యాత్రకు వచ్చిన స్పందన గురించి ప్రశ్నించారు. వారి అనుభవాలే మిటో అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో పార్టీ మరింత ముందుకు వెళ్లేందుకు కార్యక్రమాలు తీసుకోవాలని సూచించారు. ఏయే నేతలు సైకిల్ ర్యాలీలో ఎలా వ్యవహరించిందీ, ప్రజలు, పార్టీ కార్యకర్తల్లో యాత్ర ప్రభావం గురించి అడిగి తెలుసుకున్నారు.

**- న్యూస్‌టుడే, ఖమ్మం(మున్సిపాలిటీ)**